# నిబద్ధత ఉన్న వ్యక్తి రాకేశ్

- ఆయన లాంటి యంగ్ డైనమిక్ లీడర్లు పార్టీలకు అవసరం
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- ఏనుగు రాకేశ్‌రెడ్డిని కలిసి బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానం

హనుమకొండ, నవంబర్ 1 : నిబద్ధత, కమిట్‌మెంట్ ఉన్న రాకేశ్‌రెడ్డిలాంటి వ్యక్తులు అంటే తానే పార్టీలతో సంబంధం లేకుండా ఇష్టపడుతానని, రాకేశ్‌రెడ్డిలాంటి యంగ్ అండ్ డైనమిక్ లీడర్లు పార్టీలకు అవసరమని ఎమ్మెల్సీ, స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. బీజేపీకి రాకేశ్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసి ఆయన బుధవారం రాత్రి హనుమకొండ ఎన్జీవో కాలనీలోని రాకేశ్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపారు. బీఆర్ఎస్‌లోకి రావాలని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ తనకు చాలా కాలంగా రాకేశ్‌రెడ్డి పరిచయం ఉన్న వ్యక్తి అన్నారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి బీజేపీలో చేరి ముఖ్య భూమిక పోషించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తుచేశారు. తనను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు తెలిపారు. అనంతరం రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకుడు కడియం శ్రీహరి తనవద్దకు వచ్చి మాట్లాడడం గొప్పవిషయమని, బీఆర్ఎస్‌లో చేరడంపై తమ కార్యకర్తలు, అనుచరులతో మాట్లాడి నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు.


రాకేశ్‌రెడ్డితో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

# తూర్పులో పోలింగ్ కేంద్రాల పెంపు

- 215 నుంచి 230కి చేరిక
- ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,500 లోపు ఓటర్లు
- మహిళలు, దివ్యాంగులు, యువతకు ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు
- పదిహేడు సెక్టార్ల గుర్తింపు.. సెక్టోరల్ ఆఫీసర్ల నియామకం
- 51 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తింపు
- నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్.. రెండు వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు

వరంగల్, నవంబర్ 1(నమస్తేతెలంగాణ) : వరంగల్‌తూర్పు నియోజకవర్గం పరిధిలో పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. కొత్తగా మరో పదిహేను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల అధికారులు నిర్ణయించారు. దీంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 230కి చేరనుంది. గత ఎన్నికల సమయంలో ఇక్కడ 2,11,084 మంది ఓటర్లు ఉన్నారు. గత అక్టోబర్ 4న కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ప్రకారం 2,46,367 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లు పెరిగినందున ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,500 మంది లోపు ఓటర్లు ఉండేలా అధికారులు రూపొందించిన 15 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. దీంతో ఈ నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 215 నుంచి 230కి పెరిగింది. వీటిలో 51 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా ఎన్నికల అధికారులు గుర్తించారు. 130 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

### ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు..

పోలింగ్ శాతం పెంపునకు ఎన్నికల సంఘం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మహిళా ఓటర్లలో చైతన్యం కల్పించడానికి వారికోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నది. ఈసారి ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ఐదు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు నెలకొల్పాలని నిర్ణయించింది. ఈ క్రమంలో వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో కొత్తవాడలో 14, మండిబజార్‌లో 38, గిర్మాజీపేటలో 137, ఉర్సులో 176, శంభునిపేటలో 210వ నంబర్ కేంద్రాలను ప్రత్యేక మహిళా పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేశారు. దివ్యాంగుల కోసం కరీమాబాద్‌లోని 186వ నంబర్ పోలింగ్ కేంద్రాన్ని సెలెక్ట్ చేశారు. 33, 70, 99, 124, 150 పోలింగ్ స్టేషన్లను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. యువత కోసం సీకేఎం కళాశాలలోని 22వ నంబర్ కేంద్రాన్ని ప్రత్యేక పోలింగ్ స్టేషన్‌గా నిర్ణయించారు.

### పదిహేడు సెక్టార్లు..

ఎన్నికల నిర్వహణ కోసం వరంగల్‌తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను పదిహేడు సెక్టార్లుగా అధికారులు గుర్తించారు. ఒక్కో సెక్టార్ పరిధిలో 12 నుంచి 14 పోలింగ్ కేంద్రాలు ఉండేలా ప్లాన్ చేశారు. ప్రతి సెక్టార్‌కు ఒక గెజిటెడ్ అధికారిని సెక్టోరల్ ఆఫీసర్‌గా నియమించారు. ఇప్పటికే ఈ పదిహేడు మంది సెక్టోరల్ ఆఫీసర్లు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని విజిట్ చేసి నివేదిక రూపొందించారు. ఆయా పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, తాగు నీటి వసతి, పురుషులు, మహిళలకు వేర్వేరుగా టాయిలెట్స్, విద్యుదీకరణ వంటివి ఉన్నయా? లేవా? అనే అంశాలను నివేదికలో పొందుపరిచారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వసతులు లేకపోతే చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతిపాదనలు చేశారు. సమస్యాత్మక, హింసాత్మక పోలింగ్ కేంద్రాలపైనా నివేదికలు అందజేశారు. ఆయా పోలింగ్ కేంద్రంలో గతంలో ఏమైనా ఘటనలు జరిగాయా, కేసులేమైనా నమోదయ్యాయా? బెదిరింపులు, దాడులు చోటుచేసుకున్నాయా? బ్యాలెట్ బాక్సులను ఎత్తుకెళ్లడం, ధ్వంసం చేయడంతో పాటు ఇతర నేరం జరిగిందా? అనే వివరాలను నివేదికల్లో పేర్కొన్నారు. ఈ నివేదికలను పరిశీలించిన ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టడంతో పాటు పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కోసం అధికారులు వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను ఈ టీముల్లో నియమించారు. ప్రతి బృందానికి వెహికిల్ సమకూర్చి లొకేషన్ తెలుసుకోవడానికి ఆ వెహికిల్స్‌కు జియోట్యాగింగ్ చేశారు. ఈ నియోజకవర్గంలోని వరంగల్ మండలంలో రెండు, ఖిలావరంగల్ మండలంలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పని చేస్తున్నాయి. షిఫ్టుల పద్ధతిలో అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీడియోగ్రఫీ కోసం ఈ నియోజకవర్గంలో రెండు వీడియో సర్వైలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఒక వీడియో వీవింగ్ టీం, ఒక అకౌంటింగ్ బృందాన్ని కూడా ఎన్నికల అధికారులు నియమించారు. జిల్లా స్థాయిలో ఒక అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ ఉండగా, ఈ నియోజకవర్గంలో ఎన్నికల వ్యయ పరిశీలనకు ఇద్దరు అకౌంటెంట్లు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# ఓటర్లను ప్రలోభ పెట్టొద్దు

- వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం
- సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి
- ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి
- పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్


మాట్లాడుతున్న పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్

ఆత్మకూరు, నవంబర్ 1 : రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలని పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ సూచించారు. బుధవారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐ రవిరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై రాజకీయ నాయకులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఏసీపీ కిశోర్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ డబ్బుకు, మద్యానికి లొంగి ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. స్వచ్ఛమైన వాతావరణంలో తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను పాటించాలన్నారు. మండలంలోని 7 గ్రామాలైన నీరుకుళ్ల, కటాక్షపురం, ఆత్మకూరు, గూడెప్పాడ్, చౌళ్లపల్లి, పెద్దాపురం, అక్కంపేటలు సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ, ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని సూచించారు. ప్రచారంలో పరస్పర అల్లర్లు జరిగే ప్రదేశాల తగిన సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో సీఐ రవిరాజు, ఎస్సైలు ప్రసాద్, రాజేశ్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### భద్రకాళీ ఆలయ హుండీ లెక్కింపు

వరంగల్,నవంబర్ 1 : నగరంలోని భద్రకాళీ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం ఆలయ మండపంలో నిర్వహించారు. హుండీ లెక్కింపు ద్వారా రూ. 60 లక్షల 86 వేల 805 ఆదాయం సమకూరింది. ఆలయ శాఖ సూపరింటెండెంట్ సంజీవరెడ్డి పర్యవేక్షణలో ఆలయ ఈవో శేషు భారతి ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, లక్ష్మ వెంకటేశ్వర సేవా సమితి సభ్యుడు హుండీ లెక్కింపు జరిపారు. హుండీలో 98 యూఎస్ఏ డాలర్లు, 20 ఆస్ట్రేలియా డాలర్లు, 10 కెనడా డాల ర్లు, 10 బ్యాంక్ ఆఫ్ మలేషియా లింగేట్స్ లభిం చారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని యూ నియన్ బ్యాంక్ ఇండియా బ్రాంచ్‌లో జమచేశారు.

### ఒకరి అదృశ్యం

గీసుగొండ, నవంబర్ 1: ఒకరి అదృశ్యమైన సంఘటన గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకలో బుధవారం జరిగింది. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. చింతల రఘు అక్టోబర్ 27న ఇంట్లో భార్యతో గొడవ పడి ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లి పోయాడు. గతంలో కూడా గొడవలు పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చే వాడని, ఇప్పుడు 7 రోజులైన తిరిగి రాకపోవడంతో అతడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### క్రీడలతో మానసికోల్లాసం

ధర్మసాగర్, నవంబర్ 1: క్రీడలతో స్నేహభావం పెంపొందుతాయని సర్పంచ్ కే అనిల్, ఫాదర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో కరుణాపురం గ్రామంలో రెవ ఫాదర్ కొలంబో మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కరుణాపురం గ్రామానికి చెందిన సెయింట్ ఆగస్టిన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం చివరి మ్యాచ్ వడ్డపల్లి పురిగుట్ట, మడికొండ టీంలు ఆడాయి. ఇందులో వడ్డేపల్లి పురిగుట్ట టీం విజేతగా నిలిచింది. ఈ టీంకు నగదు రూ. 15 వేలు ద్వితీయ బహుమతి నగదు రూ. 7 వేలు అందజేశారు. క్రీడలతో పాటుగా చదువుల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. విద్యానికేతన్ కళాశాల ప్రిన్సిపాల్ జియో, నిర్వాహకులు సామెల్, వినయ్, హేమంత్, లక్కి, గుర్రపు ప్రవీణ్ కుమార్, అజయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

### నీటి సంపులో పడి చిన్నారి మృతి

గూడూరు, నవంబర్1: చిన్నారి ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడి చనిపోయిన ఘటన మండలంలోని కలకత్తా తండాలో చోటచేసు కుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన వాంకుడోత్ స్నేహ-సురేశ్ దంపతులకు బాబు వేద(2)తో పాటు నెలల చిన్నారి ఉంది. కాగా బుధవారం సురేశ్ పొలంలో మందువేయడానికి వెళ్లగా, స్నేహ చిన్నారికి ఇంటి లోపల పాలు పట్టిస్తున్నది. ఈ క్రమంలో ఇంట్లో ఆడుకుంటున్న వేద ఇంటి ముందు ఉన్న సంపులో పడ్డాడు. బాబు కనిపించకపోవడంతో తల్లి చు ట్టుపక్కలా వెతుకగా సంపు నీటిలో తేలియాడు తూ కనిపించాడు. దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, THADEPALLI NAVEEN KUMAR (OLD NAME) S/O THADEPALLI ADINARAYANA SHARMA R/O H.NO. 22-8-17, BALAJI NAGAR, DOCTORS COLONY-2, WARANGAL T.S. HERE BY DECLARE THAT I HAVE CHANGED MY NAME TO THADEPALLI NAVEEN KUMAR SHARMA (NEW NAME).
NTW-974

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565